# కాంగ్రెస్, బీజేపీలు దొందూ దొందే



జహీరాబాద్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**ఎన్నికల ప్రచారంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు**

కోహీర్, మే 8: కాంగ్రెస్, బీజేపీలు దొందూ దొందేనని, బీఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్‌ఎస్ జహీరాబాద్ లోక్‌సభ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు గతంలో జహీరాబాద్ ఎంపీలుగా పని చేశారని, వారు నియోజకవర్గ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్ రూ.4వేలు, మహిళలకు రూ.2,500, నిరుద్యోగ భృతి రూ.4వేలు, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, కౌలు రైతులకు రూ.12వేలు, కల్యాణలక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఎవరికైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. గాలి అనిల్‌కుమార్ గెలిస్తే ఎంపీ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులతో జహీరాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కేసీఆర్ అందించిన పథకాలను గుర్తు చేసుకొని గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, ఎన్నికల సమన్వయ కర్త దేవీప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండప్ప, మాజీ కౌన్సిలర్లు నామ రవికిరణ్ గుప్తా, అబ్దుల్లా, నాయకులు షేక్ ఫరీద్, బండిమోహన్, మోహియోద్దీన్, యాకూబ్, బాలరాజు, వెంకటేశం, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లోకి పలు పార్టీల నేతలు**



న్యాల్‌కల్, మే 8: జహీరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మండలంలోని గుంజోట్టికి చెందిన పలు పార్టీల నాయకులు గడీల ప్రభాకర్, సతీశ్‌కుమార్, బేత సతీశ్‌కుమార్, డప్పురవి, చాకలి సంగమేశ్వర్, అశోక్, మారుతీ, రాములు, సీమన్, నర్సింలు, గాలెప్ప, సంగప్ప, శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యే మాణిక్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, భాస్కర్, ప్రవీణ్‌కుమార్, మారుతి, ప్రభాకర్, నర్సింలు పాల్గొన్నారు.

# సొంత గూటికి బీఆర్‌ఎస్ నేతలు



నిజాంపేట్: కార్యకర్తలకు బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నిజాంపేట్, మే 8: నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని మేఘ్యానాయక్, రాందాన్ తండాకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరిన ఒక్క రోజులోనే బుధవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో సొంత పార్టీ బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ సర్పంచ్ గంగారం, నిజాంపేట్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి, తండావాసులు కిషన్‌నాయక్, టికరం శంకర్, కిషన్, రాజు, గోపాల్, తదితరులు ఉన్నారు.

**బీఆర్‌ఎస్ నేతలను మభ్యపెట్టలేరు**

సిర్గాపూర్, మే 8: బీజేపీ కల్లబొల్లి మాటలను నమ్మి కండువా కప్పుకున్న కొందరు కార్యకర్తలు ఒక్కరోజులోనే తిరిగి బీఆర్‌ఎస్ గూటికి చేరుకున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కడ్పల్ గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్యకర్తలంతా మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ను వీడి ఎక్కడికి వెళ్లేది లేదని తేల్చిచెప్పారు. అనంతరం భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నుంచి వెళ్లింది నాయకులు మాత్రమేనని గ్రామానికి చెందిన కార్యకర్తలు, ప్రజలంతా తమతోనే ఉన్నారన్నారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సంజీవరావు, నాయకులు సాయాగౌడ్, మాజీ సర్పంచ్ భూంరెడ్డి, రమేశ్, హన్మంత్‌రెడ్డి, సాంసన్, బాలయ్య, హన్మంత్‌రెడ్డి, మీర్‌సాబ్, సంగయ్య, జీవన్‌రెడ్డి, అబ్బుసాబ్, శ్రీశైలం, మోహన్‌రెడ్డి, ప్రసాద్, ముత్తు, వంశీ, చరణ్, ప్రవీణ్, బషీర్, రమేశ్ ఉన్నారు.

# పని చేస్తుండగా కార్మికుడి మృతి

**పరిశ్రమ ఎదుట కుటుంబీకులు, గ్రామస్తుల ఆందోళన**



లోటస్ చాకోలేట్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న మంగాపూర్ గ్రామస్తులు

హత్నూర, మే 8: పరిశ్రమలో విధులు నిర్వహిస్తూ కార్మికుడు మృతి చెందిన ఘటన హత్నూర మండలం నస్తీపూర్ శివారులోని లోటస్ చాకోలేట్ పరిశ్రమలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, మృతుడి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మంగాపూర్ గ్రామానికి చెందిన నక్కసుంచి సత్యనారాయణ(45) పరిశ్రమలో ఫిట్టర్‌గా పని చేస్తున్నాడు. రోజు మాదిరిగానే విధులకు వెళ్లిన సత్యనారాయణ పనిచేస్తుండగా చాతిలో నొప్పిరావడంతో కుప్పకూలాడు. పరిశ్రమ యాజమాన్యం చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందాడు. పరిశ్రమ యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా దవాఖానకు తరలించడంతో తోటి కార్మికుల ద్వారా విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు, గ్రామస్తులు పెద్దసంఖ్యలో పరిశ్రమ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని స్థానిక నాయకులు డిమాండ్ చేయడంతో రూ.8లక్షల ఆర్థికసాయంతో పాటు ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. మృతుడికి భార్య సంతోష, కుమారుడు గౌతం, కూతురు అమృత ఉన్నారు.

# బీఆర్‌ఎస్ విజయానికి సైనికుల్లా పనిచేయాలి

న్యాల్‌కల్, మే 8: బీఆర్‌ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ విజయానికి బీఆర్‌ఎస్వీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్‌ఎస్వీ మండల మాజీ అధ్యక్షుడు మారుతీయాదవ్ కోరారు. బుధవారం మండలంలోని మల్గి గ్రామంలో బీఆర్‌ఎస్వీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల వైఫల్యాలను వివరించి, ఎంపీగా గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్వీ నాయకులు గణపతి, మహేశ్, కృష్ణ, సందీప్, అఖీల్, షకీల్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు అమలు కావడం లేదు



బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ కుమార్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి

గుమ్మడిదల, మే 8: కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని ఆ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. బుధవారం మండల కేంద్రమైన గుమ్మడిదల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు జడ్పీటీసీ కుమార్‌గౌడ్, సీనియర్ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీ అందిస్తామన్నారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, అమ్మగారి రవీందర్‌రెడ్డి, సదానందరెడ్డి, ఆంజనేయులు ఉన్నారు.

- గులాబీ దళపతి కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికిన పారిశ్రామిక పట్టణం
- పటాన్‌చెరులో కేసీఆర్ రోడ్‌షో సక్సెస్
- అడుగడుగునా జన నీరాజనం
- స్పీచ్ కొనసాగినంతసేపు గులాబీ శ్రేణుల్లో జోష్
- తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు
- గులాబీ మయమైన పటాన్‌చెరు

# జన హోరతి

*పటాన్‌చెరులో గులాబీ దళపతి కేసీఆర్ రోడ్‌షో హోరెత్తింది. బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రజలు, గులాబీ శ్రేణులు కేసీఆర్ కోసం ఎదురుచూశారు. గంటగంటకూ జనాలు పెరిగారే తప్ప తగ్గలేదు. పటాన్‌చెరు వీధులు, జాతీయ రహదారి మొత్తం గులాబీ మయం అయింది. విద్యుత్ కాంతుల మధ్య రోడ్‌షో తలుక్కుమన్నది. కళాకారుల ఆటపాటలు జనాల్లో ఉత్సాహం నింపాయి.*

*- రామచంద్రాపురం, మే 8:*



పటాన్‌చెరు అంబేద్కర్ చౌరస్తా వద్ద మాట్లాడుతున్న గులాబీ దళపతి, భారీగా తరలివచ్చిన జనం



కేసీఆర్ రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన జనం

కేసీఆర్ బస్సులో రాత్రి 9.30గంటలకు పటాన్‌చెరుకు చేరుకోగానే గుర్రాలు, బోనాలు, ఒగ్గు కళాకారులతో పెద్దఎత్తున్న స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి స్టేజి వద్దే ఉండి బీఆర్‌ఎస్ శ్రేణులు, జనాన్ని కంట్రోల్ చేశారు. దారిపొడవునా గులాబీ అధినేతకు జనాలు నీరాజనం పట్టారు. పారిశ్రామిక ప్రాంతం ఒక్కసారిగా గులాబీ వర్ణంగా మారింది. కేసీఆర్ మాటలు వినేందుకు జనాలు స్వచ్ఛందంగా అంబేద్కర్ సర్కిల్ వద్దకు వచ్చారు. వ్యాపారులు, దుకాణదారులు, పక్కనే ఉన్న బస్టాండ్ వద్ద ప్రయాణికులు కేసీఆర్ స్పీచ్‌ని ఆసక్తిగా విన్నారు. అటు బీజేపీపైన.. ఇటు కాంగ్రెస్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. గత పదేండ్లలో బీఆర్‌ఎస్ హయాంలో తెలంగాణ ఎట్ల ఉండేదో.. ఇప్పుడు ఎట్ల ఉన్నదో ప్రజలు ఆలోచించాలని సూచించారు. బీజేపీ హయాంలో అచ్చేదిన్ రాలేదు కాని సచ్చేదిన్ వచ్చిదని కేసీఆర్ అనగానే జనాల నుంచి ఫుల్ రియాక్షన్ వచ్చింది. కేసీఆర్ పటాన్‌చెరు రోడ్‌షోలో అర్ధ గంట వరకు మాట్లాడారు. కేసీఆర్ స్పీచ్ సాగుతున్నంత సేపు సీఎం.. సీఎం.. సీఎం అంటూ పెద్ద ఎత్తున్న జనాలు నినాదాలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సారథ్యంలో పటాన్‌చెరు ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఎన్నో పరిశ్రమలు ఇక్కడికి వచ్చాయన్నారు. 24గంటలు ఫుల్ కరెంట్, నీళ్లు ఉండేవని, కార్మికులు చక్కగా పనిచేసుకునే వాళ్లని గుర్తు చేశారు. కానీ, కాంగ్రెస్ వచ్చిన తర్వాత పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి.. రియల్‌ఎస్టేట్ పడిపోయిందన్నారు. బీఆర్‌ఎస్ 12 సీట్లు గెలిస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, మెదక్‌లో వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్పీచ్ అనంతరం ఆయన బస్సులో కొద్దిగా ముందుకు వెళ్లి అక్కడి నుంచి కారులో యూటర్న్ చేసుకొని ముత్తంగి ఓఆర్‌ఆర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు.




బస్సులో నుంచి ప్రజలకు విజయ సంకేతం చూపుతున్న కేసీఆర్

## వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుంటాం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆరోపించారు. బీఆర్‌ఎస్ హయాంలో నియోజకవర్గంలో రూ.9వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించి ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించినట్లయితే పటాన్‌చెరుని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.



కేసీఆర్ ప్రసంగాన్ని స్థానిక నాయకులతో కలిసి వీక్షిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పటేల్‌గూడలో వివిధ కాలనీల ప్రతినిధులతో ఎంపీపీ దేవానంద్

అమీన్ పూర్, మే 8: మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని అమీన్‌పూర్ ఎంపీపీ ఈర్ల దేవానంద్ అన్నారు. బుధవారం అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడ పంచాయతీ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. మాజీ సర్పంచ్ నితీశాశ్రీకాంత్ ఉన్నారు.

# అన్నదాత ఆగమాగం



జిన్నారం మినీ స్టేడియంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులు

జిన్నారం, మే 8: వాతావరణం ఒక్కసారిగా మారిపోవడంతో అన్నదాతలు ఆగమయ్యారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి జిన్నారం మినీ స్టేడియంలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలు గ్రామాల్లో కోతకొచ్చిన వరి నేల వాలడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. బుధవారం తడిసిన ధాన్యాన్ని ఆరబోసేందుకు రైతులు నానా కష్టాలు పడ్డారు. సాయంత్రం వాతావరణం మళ్లీ చల్లబడడంతో కుప్పగా నేర్చారు. ఎప్పుడు వర్షం వస్తుందోనని, అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు వేడుకుంటున్నారు. మరోపక్క భారీ వర్షానికి మామిడి తోటలు దెబ్బతిన్నాయి. కాయలు నేల రాలడంతో తీవ్రంగా నష్టపోయామని, తమను ప్రభుత్వమే ఆదుకోవాలని మామిడి రైతులు కోరుతున్నారు.



పెద్దమ్మగూడెంలో నేలవాలిన వరి

## పిడుగుపాటుకు మేకలు మృతి

నిజాంపేట్, మే 8: మండల పరిధిలోని నగదార్ గ్రామానికి చెందిన వడ్డే మొగులయ్య మంగళవారం మేకలను అడవికి తోలుకెళ్లగా ఉరుముల, మెరుపులతో కూడిన వర్షంలో పిడుగు పడడంతో మూడు మేకలు మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని, ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత కాపరి వేడుకున్నాడు.

# పోలీసుల కవాతు

కోహీర్, మే 8: కోహీర్‌తోపాటు బిలాల్‌పూర్, దిగ్వాల్ గ్రామాల్లో బుధవారం పోలీసులు కవాతు నిర్వహించారు. కేంద్ర బలగాలతో కలిసి ఆయా గ్రామాల ప్రధాన రహదారి గుండా ప్రజలకు భద్రతపై అవగాహన కల్పించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు భయకుండా తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు భరోసా కల్పించారు. కవాతులో సీఐలు రవి, నయీమోద్దీన్, ఎస్సైలు పాల్గొన్నారు.


**జోగిపేటలో...**

అందోల్, మే 8: లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జోగిపేట సీఐ అనిల్‌కుమార్ కోరారు. బుధవారం జోగిపేటలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.


# కారు గుర్తుకు ఓటేయండి



అందోల్: జోగిపేటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పుల్కల్: బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం



నారాయణఖేడ్‌లో..




వట్‌పల్లి: గట్‌పల్లిలో ఇంటింటి ప్రచారం

*ప్రచారం జోరందుకున్నది. ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో బీఆర్‌ఎస్ శ్రేణులు గడపగడపకూ వెళ్తున్నారు. కేసీఆర్ సర్కార్ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. బుధవారం జిల్లాలో గులాబీ శ్రేణులు చేపట్టిన ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. ప్రచారానికి వెళ్లిన నాయకులకు ఘన స్వాగం లభించింది. ఆరు గ్యారెంటీల పేరుతో వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని, కారు గుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మే 8*




గుమ్మడిదల: దోమడుగులో ఇంటింటి ప్రచారం చేస్తున్న మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తనయుడు సుజిత్‌రెడ్డి, తదితరులు



బొల్లారం: ఐడీఏ కాలనీలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం



మునిపల్లి: మక్త్యాసారంలో బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం



గుమ్మడిదల: వీరన్నగూడెంలో కరపత్రాలు పంచుతున్న నాయకులు



జిన్నారం: శివనగర్‌లో ఇంటింటికి..



రామచంద్రాపురం: తెల్లాపూర్‌లో ఓట్లు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ శ్రీశైలం